ong-5_ong-5.qxd 1/27/2026 10:07 PM Page 1



## మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలకు పరిష్కారం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి.రాజ్యలక్ష్మీ**

**ఒంగోలు, ప్రభాతవార్త**




మధ్యవర్తిత్వం అనే ప్రక్రియ ద్వారా ఇరు వర్గాల ఆమోదంతో సమస్యల పరిష్కారానికి శిక్షణ పొందిన ప్రతి ఒక్క న్యాయవాది ప్రయత్నం ప్రయత్నం చేయాలని ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ టి.రాజ్యలక్ష్మీ అన్నారు. ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో మీడియేషన్ అనే అంశం మీద న్యాయవాదులకు మంగళవారం నిర్వహించిన 40 గంటల శిక్షణా కార్యక్రమంను న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మీడియేషన్ అనేది ఇరువర్గాలు గెలిచినట్టే అనే ప్రక్రియని ఇందులో ఎవరు ఓడిపోరని ఇరువర్గాలు గెలిచినట్టే భావించబడతారని ఈ అవకాశాన్ని న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న వ్యాజ్యాలలో కక్షిదారులు ఉపయోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ తిరుమలరావు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి మరియు ఇన్చార్జ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్ హేమలత, షేక్ ఇబ్రహీం షరీఫ్ మధ్యవర్తిత్వం శిక్షకులుగా న్యాయవాదులు.పద్మా.అరుణాచలం పాల్గొన్నారు.

## విద్యోన్నతి ఫౌండేషన్ వారు నిర్వహించిన పరీక్షలలో విజేతలైనలైన విద్యార్థులకు 20,000 నగదు బహుమతి

**జె.పంగులూరు, జనవరి 27, ప్రభాతవార్త**




పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణ శాతం పెంచేలా చదవాలని విద్యోన్నతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధూళిపాల వీరనారాయణ అన్నారు. మండలంలోని చందలూరు ఉన్నంత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గిరిజ ఆధ్వర్యంలో విద్యోన్నతి ఫౌండేషన్ వారు మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ప్రతిభ పరీక్షలలో విజేతలకు మంగళవారం ఎంపీడీవో కే స్వరూప రాణి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే స్వరూప రాణి మాట్లాడుతూ జాగర్లమూడి వారి పాలెం గ్రామవాసి ధూళిపాల వీరనారాయణ ఆధ్వర్యంలో విద్యోన్నతి ఫౌండేషన్ వారు గంగవరంలో మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు పరీక్ష పోటీలు నిర్వహించారు. ఈ ప్రతిభా పరీక్ష పోటీలలో విజేతలైన చందలూరు పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు కట్టా వంశీకృష్ణ, చందలూరి రిషిక్ మారుతి, ఉప్పుమాగులూరి వెంకట గీతా చరణ్ లు మొదటి మూడు స్థానాలు సాధించారు. ఒక్కొక్కరు రెండు సంవత్సరాలు 20,000 నగదు బహుమతిని ఎంపీడీవో కె. స్వరూపరాణి అందజేశారు. ఈ సందర్భంగా విద్యోన్నతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధూళిపాల వీరనారాయణ మాట్లాడుతూ పదవ తరగతి యాక్షన్ ప్లాన్ ఉపయోగించుకుని పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతోపాటు ఫస్ట్, సెకండ్ స్థానాలు సాధించాలని విద్యార్థిని, విద్యార్థులను దిశ నిర్దేశించి విజేతలైన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరి కళ్యాణి, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన గ్రామ సర్వేయర్లు

**జె. పంగులూరు జనవరి 27 ప్రభాతవార్త**




గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పంగులూరు మండల తాసిల్దార్ పి సింగారావుకు మండలంలోని గ్రామ సర్వేయర్లు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సర్వేయర్లు మాట్లాడుతూ, రీ సర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను, గ్రామ సర్వేయర్ల ప్రమోషన్లు, పే స్కేల్స్, సేవా భద్రత అంశాలను పరిష్కరించాలని కోరారు. గత ఐదు సంవత్సరాల నుండి పై స్థాయి నుండి మండల స్థాయి సర్వేయర్ వరకు ప్రమోషన్లు వస్తున్నాయి గాని, గ్రామ సర్వేయర్లు, మండల డిప్యూటీ సర్వేలకు, స్పెషల్ గ్రేడ్ సర్వేయర్లకు, గ్రేడ్ 2, గ్రేడ్ 1, ఎటువంటి ప్రమోషన్లు రాలేదని, వెంటనే ప్రమోషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని వినతి పత్రంలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు చిన్నకోటిరెడ్డి, సంపత్ కుమార్, రవిబాబు, ప్రసన్న బాబు, రామకృష్ణ, అనంతరెడ్డి, బ్లెస్సి దీపిక, సుధాకర్, నజ్మా,రూతు, అంకమ నాయుడు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పెద్ద పట్టపు పాలెం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**ఉలవపాడు, జనవరి 27, ప్రభాతవార్త**




మండలంలోని చాకిచెర్ల పెద్ద పట్టపు పాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.కె సలీం భాషా అధ్యక్షతన వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కందుకూరు డిప్యూటీ డి ఈ ఓ పి. నరసింహారావు పాల్గొన్నారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలను బాగా చదివిస్తే సంఘములో మీకు మీ కుటుంబానికి విలువ ఏర్పడు తుందని, విద్య ద్వారానే, జ్ఞానం పొందగలమని, ఆస్తి సంపాదించగలమని తెలియజేశారు. మండల విద్యాశాఖాధికారి పివి రమణయ్య మాట్లాడుతూ విద్యార్థులకు విలువైనటువంటి పాఠ్య గ్రంథం ఉపాధ్యాయుడేనని తల్లిదండ్రులు నిరంతరం విద్యార్థులను ప్రోత్సహించి విలువలతో కూడిన జీవితాన్ని గడిపే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు.విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ వాయిల తిరుపతిరావు,ఎంపీటీసీ రాజు,గ్రామ కాపులు. అధ్యాపకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి బలపేతానికి గ్రామ కమిటీలే కీలకం

**- మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా..**

**కొనకనమిట్ల, జనవరి 27. ప్రభాతవార్త**



వైయస్సార్సీపి పటిష్టతకు గ్రామ కమిటీలే కీలకమని మార్కాపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు . మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో గ్రామ కమిటీల నియామకంలో భాగంగా మంగళవారం రాత్రి రేగడపల్లిలో గ్రామ కమిటీల ను ప్రకటించి అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం, వైఎస్సార్సీ పి కి పూర్తి సమయాన్ని కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో వైఎస్సార్ సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని, కార్యకర్తలు, నాయకులు ఎవరు అధైర్య పడవద్దనీ భవిష్యత్తు మనదే అన్నారు,గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని,గ్రామస్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తూ,భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, మండల వైసీపీ కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి,జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంచికల చిన్న కోటేశ్వరావు, నాయకులు పాతకోట శ్రీనివాస్ రెడ్డి, బి బాలయ్య, కట్ట రమణయ్య, పి కాశయ్య, చిరు కూరి కోటేశ్వరరావు, రమేష్, పి వెంకటరత్నం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను శుభ్రపరచిన పోలీస్, పంచాయతీ సిబ్బంది

**కొత్తపట్నం, జనవరి 27, ప్రభాతవార్త**



కొత్తపట్నం ఎస్ఐ వేముల సుధాకర్, పంచాయతీ అభివృద్ధి అధికారి సంపత్ ఆధ్వర్యంలో కొత్తపట్నంలోని బ్రాందీ షాపుల వద్ద పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది సహకారంతో తొలగించడం జరిగింది. పోలీసులు, పంచాయతీ సిబ్బంది కలిసి చేసిన ఈ పనిపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# క్షేత్రస్థాయిలో జరిగే అభివృద్ధి పనులను పరిశీలించడండి: కలెక్టర్

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**





క్షేత్రస్థాయిలో చేపట్టే అభివృద్ధి పనులను పరిశీలించడంలో ఎంపీడీవోలే తనకు కళ్ళు, చెవులుగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఈ దిశగా నిరంతరం పర్యవేక్షించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం ప్రకాశం భవనం నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండల స్థాయి అధికారులు వారంలో కనీసం మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చి చేపట్టిన పనుల్లో స్పష్టమైన పురోగతి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో చేపట్టే అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీడీవోలే నోడల్ ఆఫీసర్లు అని ఆయన చెప్పారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడంపై దృష్టి పెట్టాలన్నారు. వేసవిలో తాగునీటికి సమస్యలు తలెత్తకుండా చేపడుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. ఉగాది రోజున గృహప్రవేశాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినందున లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న వన్ ఆఫీసర్ వన్ ఇన్స్టిట్యూట్ కార్యక్రమంలో అధికారులు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ చెప్పారు. సామాజిక బాధ్యతతోనూ పనిచేయాలన్నారు. హాస్టళ్ళు, పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, వీటి పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంచడానికి చొరవ తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించేలా అక్షర ఆంధ్ర కార్యక్రమంలో నమోదు పెంచేలా చూడాలన్నారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల కోసం అమలు చేస్తున్న వందరోజుల ప్రణాళిక అమలులో నిర్లక్ష్యం ఉండరాదు అన్నారు. విద్యార్థుల పట్ల టీచర్లు అనుచితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాటికి అన్ని బాలికల పాఠశాలలు, హాస్టళ్ళలో టాయిలెట్ల నిర్మాణం, మరమ్మతు పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుధ్యంలో నిర్లక్ష్యం ఉండరాదు అన్నారు. అటవీ భూములు, మడ అడవులు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. మీకోసం అర్జీల పరిష్కారంలో నాణ్యత కీలకమని, అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా వీటిని పరిష్కరించాలని ఆయన పునరుద్ఘాటించారు. ఎం.ఎస్.ఎం.ఈ. పార్కుల కోసం అవసరమైన స్థలాలను త్వరగా గుర్తించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మాకు ఐదు రోజులు పనే కావాలి..

**- అదనంగా పనిచేస్తాం.. కానీ శనివారం సెలవు ఇవ్వాల్సిందే**

**- బ్యాంకు యూనియన్‌లు డిమాండ్**








**ఒంగోలు, ప్రభాతవార్త**

దేశంలోనే ప్రభుత్వ రంగ బ్యాంకులో ఉద్యోగులు మంగళవారం దేశ వ్యాప్త సమ్మెకు దిగారు. గత కొంత కాలంగా తాము చేస్తున్న డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో బ్యాంకు యూనియన్లు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఈ సమ్మె కారణంగా దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో బ్యాంకు సేవలకు ఆటంకం ఏర్పడింది. మంగళవారం బ్యాంకు యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో మోటారుబైక్‌ల ర్యాలీ ఒంగోలు నగరంలో భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు యూనియన్ నాయకులు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగుల ప్రధాన డిమాండ్ వారానికి ఐదు రోజులు పని దినాలు, ప్రస్తుతం ఉన్న ఆరు రోజులు పని విధానాన్ని మార్చి శని, ఆదివారాలు సెలవులు ప్రకటించాలని వారు కోరుతున్నారు. రిజర్వు బ్యాంకు, ఎల్ఐసీ, స్టాక్ మార్కెట్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికే వారానికి ఐదు రోజులే పని చేస్తున్నాయని, తమకు కూడా అదే వెసులుబాటు కల్పించాలని యూనియన్ నాయకులు తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చిన తరువాత లేబర్ కమీషన్ ఉన్నతాధికారులతో గత బుధ, గురువారాల్లో జరిగిన చర్చలు ఫలించలేదని, ప్రభుత్వం తమ సమస్యల పట్ల సాను కూలంగా లేదని యూనియన్ నేతలు ఆరోపిస్తున్నారు. డిజిటల్ లావాదేవీలు పెరిగినప్పటికి బ్యాంకుల్లో పని ఒత్తిడి, టార్గెట్లు పెరిగాయని యూనియన్ నాయకులు అంటున్నారు. దీని వల్ల వ్యక్తి గత జీవితం దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారానికి రెండు రోజులు సెలవులు ఇస్తే దానికి బదులుగా సోమ వారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజు అదనంగా 40 నిమిషాలు పని చేస్తామంటున్నారు. దీని వల్ల కస్టమర్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదని యూనియన్ నాయకులు స్పష్టం చేస్తున్నారు. డిజిటల్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు అందుబాటులో ఉన్నప్పటికి నేరుగా బ్యాంకు శాఖలకు వెళ్లి పనులు చేసుకునే సామాన్య ప్రజలు వ్యాపారస్తులు ఈ సమ్మె వల్ల ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ప్రభుత్వం త్వరగా స్పందించి సమస్య పరిష్కరించాలని కస్టమర్లు కోరుతున్నారు.

## అన్నా క్యాంటిన్‌లో పరిసరాలు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు**

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**





పేద వారు భోజనం చేసే అన్నా క్యాంటిన్ ప్రదేశం, పరిసరాలు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్ వద్ద వున్న అన్నా క్యాంటిన్‌ను జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి, భోజన ఏర్పాట్లను పరిశీలించి పేద వారు భోజనం చేసే అన్నా క్యాంటిన్ ప్రదేశం, పరిసరాలు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడుతూ మీరు ఏమి పని చేస్తున్నారు, భోజనం ఎట్లా వున్నది తదితర వివరాలను ఆరాతీసారు. ఆవరణలో పారిశుద్ధం, ప్లేట్ లు వేడినీళ్ళతో శుభ్రం చేయడం, ఆహార నాణ్యత ఉండేలా చూడాలని,ఎటువంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం క్యాంటీన్‌లో స్వయంగా భోజనంచేసి, భోజనం ఏర్పాట్లు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

## బెట్ట పరిస్థితుల నుండి శనగ పంటను కాపాడుకోవాలి

**- ఏడిఏ నిర్మలా కుమారి**

**కొండపి, ప్రభాతవార్త**




ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో శనగ పంటను బెట్ట నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏడిఏ నిర్మల కుమారి రైతులకు సూచించారు మంగళవారం మండలంలోని చోడవరం ముప్పవరం గ్రామాలలో వ్యవసాయ అధికారి మాల్యాద్రి అధ్యక్షతన ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏడిఏ సాగుచేసిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా రైతులకు పలు రకాల సూచనలు సలహాలు , అందించారు శనగ పంట బెట్టకు గురికాకుండా పోటాషియం నైట్రేట్ ఒక ఎకరానికీ 1కేజీ చొప్పున పిచికారీ చేసుకోవాలి సూచించారు. మండల వ్యసాయధికారి మాట్లాడుతూ పంట వేసిన ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేయించుకోవలిసింది గా తెలియజేశారు. రబీ సీజన్లో సాగు చేసిన వివిధ రకాల పంటలకి సంబంధించి సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు కులంకషంగా వివరించారు. అదేవిధం గా ఈ పంట నమోదు ప్రక్రియను పరిచలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ పి.కుమార్ వి ఏ ఏ. జ్యోష్ణ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## దాబాలా.. బారులా..!

**- ముక్కతో పాటు చుక్క సరఫరా - యధేచ్ఛగా సాగుతున్న వైనం**

**- జిల్లా వ్యాప్తంగా సుమారు 75 దాబాలు**

**- కన్నెత్తి చూడని అధికారులు - యజమానుల ఇష్టారాజ్యం**

**ఒంగోలు, ప్రభాతవార్త**

సిట్టింగ్ ఎక్కడ బాగుంటుంది.. ఏదైనా దాబాకి వెళ్లిపోదాం. ఎందుకంటే అక్కడ ముక్క ఉంటుంది.. చుక్క ఉంటుంది. అడిగిన వెంటనే ఇస్తారు, ఆఖరున బిల్లు తీసుకుంటారు. ప్రస్తుతం జిల్లాలో దాబాల సంఖ్య పెరుగుతుంది. మారుమూల సముద్రతీరం వెంబడి అత్యధికంగా వెలుస్తున్నాయి. ఇక్కడికి వచ్చి ఎవరు తింటున్నారా అనుకుంటే మోసపోయినట్టే పగలంతా ఈగలు తోలుకుంటారు. రాత్రి అయితే మాత్రం కుర్చీకి పోటీ పడాల్సిందే. ఎందుకంటే ప్రస్తుతం దాబాలు బారుల్లా మారిపోతున్నాయి. అయినా పట్టించుకునే నాధుడే లేడు. కన్నెత్తి చూసే అధికారి లేడు. జిల్లాలో దాబాల సంస్కృతి ఊపందుకుంది. చాలా దాబాల్లో బారులను మించి మందుబాబులకు ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాట్లు ఉంటున్నాయి. జిల్లా కేంద్రమైన ఒంగోలు శివారు నుంచి జిల్లా శివారు ప్రాంతమైన సీఎస్‌పురం మండలం వరకు దాబాలు పెరిగాయి. ఒంగోలు నగరంలో మంగమూరు రోడ్డులో ఒక దాబా, సింగరాయకొండవైపు విచ్చలవిడిగా దాబాలు, మద్దిపాడు జాతీయ రహదారి వెంట దాబాలు, సముద్ర తీర ప్రాంతాల్లో విచ్చలవిడిగా దాబాలు, ఒంగోలు- కర్నూలు రోడ్డులో దాబాలు, సింగరాయకొండ- పామూరు రోడ్డులో దాబాలు ఇలా జిల్లాలో కిలో మీటరుకు ఒక దాబా వెలిశాయి. ఈ దాబాలు చాలా వరకు నిబంధనలకు విరుద్ధంగా వెలిసినవే. ఆయా దాబాల్లో మద్యం ఏరులై పారుతుంది. అయినా అడ్డుఅదుపు లేదు. జిల్లాలోని కొన్ని దాబాలకు మాత్రమే అనుమతులు ఉండగా వారు నిబంధనలు పాటిస్తున్నారు. ఎక్కువ శాతం దాబాలు మందుబాబులే టార్గెట్‌గా నడిపిస్తున్నారు. జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఒక బారు లైసున్సు ఫీజు ఏడాదికి సుమారుగా రూ.35లక్షలు, అలాగే ఉదయం 10గంటల నుంచి రాత్రి 12గంటల వరకు మాత్రమే బారులకు అనుమతి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బారులను ఏర్పాటు చేస్తే ఖచ్చితంగా నిబంధనలు పాటించాల్సిందే. అయితే దాబాలకు అయితే ప్రభుత్వానికి ఎలాంటి ఫీజు చెల్లించనక్కర్లేదు. ఎలాంటి నిబంధనలు పాటించాల్సిన అక్కర్లేదు. రాత్రి 1గంట అయిన మందుబాబులు తాగొచ్చు. మందు బాబులకు ప్రత్యేకంగా పరదా కట్టి వారు తాగేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ దాబా రెస్టారెంట్లలో చాలా వాటికి అనుమతులు లేవు. కొన్ని దాబాలు మాత్రమే స్థలాలను లీజుకు తీసుకుని ఏర్పాటు చేయగా, చాలా చోట్ల ప్రైవేటు భూముల్లో అద్దెకు తీసుకుని ఏర్పాటు చేసినవే. ప్రతి నియోజకవర్గంలోనూ, ప్రతి మండల కేంద్రాల్లో దాబాలు విచ్చలవిడిగా వెలిశాయి. ఇలా జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల అనుమతి లేని దాబాలు కొక్కోలు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాటిపై నిఘా పెట్టి దాడులు చేస్తే కొంత వరకైనా నేరప్రవృత్తి తగ్గుముఖం పడుతుందని, విచ్చలవిడిగా 1గంటల వరకు మద్యం తాగి రోడ్లవెంబడి వెళ్లే వారిని దాడులు చేస్తున్నారు. ప్రజానీకం ఆరోపిస్తుంది.

## పారిశుధ్యం మెరుగుపరచాలి డీపీఓ

**ఉలవపాడు, జనవరి 27, ప్రభాతవార్త**




పారిశుధ్య పనులు మెరుగుపరచాలని డీపీఓ ఎం వెంకటేశ్వర్లు ఉలవపాడు పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి ఉలవపాడులో ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రధాన వీధులతోపాటు వరిగచేను సంఘం, ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. డంపింగ్ యార్డ్‌లో తడిచెత్త పొడిచెత్త విడివిడిగావేసి వర్మి కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. గ్రామంలోని చెత్త తొట్టెల వద్ద శుభ్రంచేసి బ్లీచింగ్ చెల్లించాలన్నారు.చెత్తను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా చెత్త తొట్టెలోనే వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.తాగునీటి ట్యాంకుల్లో 15 రోజులకు ఒకసారి క్లీనింగ్ చేసి బ్లీచింగ్ కలిపి పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందేలా చూడాలని తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు పారిశుధ్య పనులను పరిశీలించి యాప్ లో అప్లోడ్ చేసి అప్డేట్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, యు ఆర్ డి శ్రీనివాస్ రావు,సర్పంచ్ నాగలక్ష్మీ పంచాయతీ కార్యదర్శి వీరయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

6_6.qxd 1/27/2026 11:56 PM Page 1



## ఉత్తమ లక్ష్యాలను ఎంచుకోవాలి.. అత్యుత్తమ ప్రతిభ కనబరచాలి

### - తహసీల్దార్ రవినాయక్



**బల్లికురవ, జనవరి 27, ప్రభాతవార్త**

ఉన్నత పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, ఎంత కష్టమైనా లక్ష్యాలను ఇష్టంగా చేరుకునేందుకు కృషి చేయాలని తహసీల్దార్ రవి నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అక్షరం ద్వారానే తమ కుటుంబాలలో వెలుగును నింపగలుగుతారని, తల్లిదండ్రులు తమ బిడ్డల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తారని, వారికి సరైన గౌరవం, గుర్తింపు తీసుకురావాలంటే అది అక్షరం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ నడుస్తున్న ఈ కాలంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవడం, ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది అన్నారు. అంతే కాకుండా విద్యార్థులు భావితరం క్వాంటం వ్యాలీ అవగాహన పట్ల ప్రత్యేక ఆసక్తి చూపాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల వైపు, నేటి తరం విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే శ్రద్ధ చూపటం శుభపరిణామమన్నారు. వైజ్ఞానిక రంగం పట్ల విద్యార్థులు మరింత శ్రద్ధ చూపాలన్నారు. నిజ జీవిత సమస్యలకు, వినూత్న పరిష్కారాలు చూపటం వైజ్ఞానిక రంగం ద్వారానే సాధ్యమవుతుందని తహసీల్దార్ రవి నాయక్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమేష్‌బాబు, ఉపాధ్యాయులు అచ్యుత మోహన్ , డేవిడ్ పాల్, శ్రీకాంత్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పశుఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



**వలేటివారిపాలెం, జనవరి 27, ప్రభాతవార్త**

వలేటివారిపాలెం మండల కేంద్రం ప్రాంతీయ పశు వైద్యశాలఅసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులుఆధ్వర్యంలో లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల పశు వైద్య సిబ్బంది సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పోకూరు పశువైద్య అధికారి డాక్టర్ ఎస్.సుధాకర్ మాట్లాడుతూ ఈ నెల ఆఖరికి పశుగ్రాసం సాగు చేసే రైతుల వివరాలు నమోదు చేయాలని అదే విధంగా పశు ఆరోగ్య శిబిరాలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులు మాట్లాడుతూ ఆర్ఎస్‌కేలలో సమయపాలన పాటించాలని, తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని, పశు పోషకులకు అందుబాటులో ఉండి పశువులకు భీమా చేయించాలని కోరారు. అనంతరం అలెంబిక్ మందుల కంపెనీ వారు గొర్రెల పెంపకం దారులకు ఉచితంగా లివర్, కాల్షియం టానిక్‌లను కంపెనీ ప్రతినిధి చంద్ర ద్వారా పంపిణీ చేశారు. మొగిలిచర్ల జేవీఓ రమణయ్య, లైవ్‌స్టాక్ అసిస్టెంట్స్ శ్రీలత, శ్రీను, గొర్రెల పెంపకం దారులు నాగేశ్వరరావు, కొంకా నరసింహ, వెటర్నరీ అసిస్టెంట్‌లు కిరణ్, తరుణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ ఉన్నం లక్ష్మీ నరసింహం కుటుంబ సభ్యులకు పరామర్శ

### - వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



**వలేటివారిపాలెం, జనవరి 27, ప్రభాతవార్త**

మండలంలోని పోకూరులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మాజీ సహకార బ్యాంకు వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ ఉన్నం లక్ష్మీ నరసింహారావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ పోకూరుకు వెళ్లి ఇంటి వద్ద వారి కుమారులు నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, ఉన్నం శరత్ కుమార్‌లను మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట వలేటివారిపాలెం అధ్యక్షులు అనుమోలు లక్ష్మీ నరసింహం, తోకల కొండయ్య, నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఉత్తమ వీఆర్వోగా వీర భవాని



**నాగులుప్పలపాడు, జనవరి 27, ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవంలో భాగంగా ప్రకాశం జిల్లా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నాగులుప్పలపాడు గ్రామ వీఆర్వోగా పని చేస్తున్న వీరభవాని ఉత్తమ వీఆర్వోగా ఎంపికయ్యారు. కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ రమేష్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

## రైతులందరూ ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేసుకోండి

### - టీడీపీ మండల అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి



**వెలిగండ్ల, జనవరి 27, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వెలిగండ్ల టీడీపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతు ఈ రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలను ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. సున్నా వడ్డీ పంట రుణాలు రైతుల ఖాతాల్లో జమ కావాలన్నా, ఇన్‌ఫుట్ సబ్సిడీ, పంట భీమా అందాలన్నా, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు డబ్బులు రావాలన్నా ఒక్క మాటలో చెప్పాలంటే రైతులకి ప్రభుత్వం ద్వారా ఏ సహాయం అందాలన్నా పంటల నమోదు తప్పనిసరి అన్నారు. రైతులు సాగు చేసిన పంటలను ఆర్బీకే సిబ్బంది, వీఆర్వో, సర్వేయర్లు సంయుక్త అజమాయిషీలో పంటలు నమోదు చేయించుకోవాలన్నారు. రైతులకు కావాల్సిన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు ఆర్బీకేలలో అందుబాటులో ఉన్నాయన్నారు. పశ్చిమ ప్రాంతంలో వర్ష ప్రభావం తక్కువ ఉండటంతో వెలిగండ్ల మండలం కరువు ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించే ఆలోచనలో ఉందని తప్పనిసరిగా రైతులందరూ ఈ క్రాప్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జి మీనిగ కాశయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, మండల టీడీపీ నాయకులు సానా వెంకట నారాయణరెడ్డి, సందడి మాస్తాన్‌రెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు గుంటక నాగార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ సుంకరి కృష్ణయ్య, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ క్వారీలో కార్మికుడు మృతి



**బల్లికురవ, జనవరి 27, ప్రభాతవార్త**

మల్లాయపాలెం పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఒక గ్రానైట్ క్వారీలో వలస కార్మికుడిగా పని చేస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన రమేష్ కేవత్(48) నిద్రలోనే మృతి చెందాడు. ఎస్సై నాగరాజు కథనం ప్రకారం సోమవారం క్వారీలో విధులు ముగించుకున్న అనంతరం క్వారీ సమీపంలో తాము నివాసం ఏర్పరుచుకున్న గదులలో భోజనం అనంతరం నిద్రకు ఉపక్రమించాడు. మంగళవారం ఉదయం పనిలోకి వెళ్లేందుకు తోటికార్మికులు రమేష్ కేవత్‌ను నిద్ర లేపిన లేవకపోవడం, నోటి వెంట నురుగకక్కుకొని, చనిపోయి ఉండటం మృతుని బంధువులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు తనకు మూర్ఛ వ్యాధి ఉందని, గతంలో తమకు తెలియజేశారని, అందువలన కానీ, మరేదైనా విష పురుగు కరవడంతో మృతి చెంది ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## పొట్టిపల్లె మహోత్సవంలో పాల్గొన్న కెపి నాగార్జున రెడ్డి



**కొమరోలు, జనవరి 27, ప్రభాతవార్త**

మండలంలోని పొట్టిపల్లె గ్రామం లో మంగళవారం పెద్దమ్మ తల్లి దేవర్ల మహోత్సవంలో గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కెపి నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు వైసిపి నాయకులు,గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల జడ్పీటీసీ సభ్యులు సారె వెంకట నాయుడు, బెస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసూర రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈతకు దిగి ఇద్దరి యువకులు మృతి



**నాగులుప్పలపాడు ,జనవరి 27,ప్రభాతవార్త**

కనపర్తి ఎత్తిపోతల పథకం సైఫన్‌లో ఈతకు దిగి ఇద్దరి యువకులు మృతి ఒకరు క్షేమం మృతులు ఒంగోలు గోపాల్ నగరంకు చెందిన తోట భరత్ కుమార్21 మరాఠీ పాలెం కు చెందిన సాంబాని వెంకటేష్ 23 ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతుల వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు

## పదో తరగతి విద్యార్థులకు భరోసా ఇచ్చిన భాస్కర్



**పుల్లలచెరువు, జనవరి 27, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పుల్లలచెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు చిరుతిళ్ళు స్పాన్సర్ రూపంలో టీడీపీ నాయకులు వ్యాపార వేత్త గజ్వల్లి భాస్కర్ అందించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రానున్న పదిహేను రోజులు ఈ ఫుడ్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. అసలే పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఉదయం 8గంటలు మొదలు కొని 9గంటల వరకు, సాయంత్రం 4.15 నుండి 5.15 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో విద్యార్థులు ఖాళీ కడుపుతో క్లాసులలో ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. అంతే కాకుండా రాబోయే ఫైనల్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.5వేలు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రభుజి, ఎస్ఎంసీ చైర్మన్ కొలుకులూరి కిష్టయ్య, టీడీపీ నాయకులు కొలుకులూరి కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓవర్ స్పీడ్‌తో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు



**పుల్లలచెరువు, జనవరి 27, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పుల్లలచెరువులో బైక్‌పై వెళ్తుండగా అదుపు తప్పి ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. పుల్లలచెరువు గ్రామానికి కూతవేటు దూరంలోనే ఈ సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పుల్లలచెరువు మండలం గారపెంట గూడెంకు చెందిన తాటి సాంబయ్య, తాటి బైస్వామి, పుల్లలచెరువు నుండి గారపెంట గూడెం వైపు బైక్‌పై ప్రయాణిస్తుండగా అకస్మాత్తుగా బైక్ అదుపు తప్పి రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే స్పందించి 108 అత్యవసర అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ప్రథమ చికిత్స అందించి గాయపడిన వారిని పుల్లలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని స్థానికులు కోరుతున్నారు.



## పదివానిపల్లిలో పొలం పిలుస్తోంది

### - పాల్గొన్న వ్యవసాయాధికారిణి



**యర్రగొండపాలెం, జనవరి 27, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం మండలం పదివానిపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారిణి కే.నీరజ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అక్కడి రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రైతులు అధికంగా యూరియా వాడుతున్నారని, యూరియా వల్ల పంటలపై, నేలపై, నీటిపై దుష్ప్రభావం చూపించి సమతూల్యత లోపిస్తుందని అన్నారు. రైతులు యూరియా అధికంగా వాడడం వలన పంటలకు తక్షణ లాభం ఇచ్చినట్లే కనిపించిన దీర్ఘకాలంలో నేలను నీటిని నాశనం చేస్తుందని సమతూలంగా ఎరువుల వాడకం చేపట్టి పంటలను, పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆమె సూచించారు. రబీలో ఈ పంట యాప్ నవీకరణ ద్వారా రైతులు ఆన్‌లైన్ ద్వారా పంట నమోదు వివరాలు పరిశీలనతో పాటు ఫిర్యాదులు చేసే అవకాశం ఉందన్నారు. రైతులకు పంట నమోదు వివరాలు నమోదు ముందు, నమోదు రోజు, నమోదు తర్వాత ధృవీకరణతో సమాచారం ఎస్ఎంఎస్ ద్వారా చేరవేయడం జరుగుతుందని తెలిపారు. క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీని కోసం రైతులు వారి స్మార్ట్ ఫోన్‌లోని ప్లేస్టోర్‌లో యూబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్ అనే యాప్ ద్వారా లేదా క్యూఆర్ కోడ్ ద్వారా డ్రోన్ సేవలు పొందవచ్చని దీని ద్వారా రైతులు వారి ప్రాంతంలోనే అద్దెకు డ్రోన్ సేవలు సులభంగా పొందవచ్చని తెలిపారు. వ్యవసాయశాఖ నుండి రాయితీలు కానీ లేదా పథకాలు గాని పొందాలి అంటే ఖచ్చితంగా ప్రతి రైతు ఏపీఎఫ్ఆర్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేపించి యూనిక్ ఐటీ నెంబర్ పొందాలని సూచించారు. మండలంలో రిజిస్ట్రేషన్ చేపించుకోవాల్సిన రైతులు 3000 మందికి పైగా ఉన్నారని, వీరంతా రైతు సేవ కేంద్రంలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వార్షికోత్సవం

### - విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

### - బాలికలు స్వీయ రక్షణ కలిగి ఉండాలి

### - సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి - సీఐ కే.అజయ్‌కుమార్



**యర్రగొండపాలెం, జనవరి 27, ప్రభాతవార్త**

విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని యర్రగొండపాలెం సీఐ కే.అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం యర్రగొండపాలెం లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ప్రిన్సిపాల్ ఎస్.తిరుమలదేవి అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు, పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ కే.అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. అలాగే బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటి వారి నుంచి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలన్నారు. అదే విధంగా సైబర్ భద్రత నియమాలు గురించి వివరిస్తూ మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వల్ల సైబర్ క్రైమ్ లాంటి నేరాలు జరగడానికి అవకాశం ఉందని తెలిపారు. అనాథరైజ్డ్ యాప్స్, మొబైల్స్‌లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎస్.తిరుమలదేవి ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకున్న ఎంఈఓ పెద్దింటి ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. ఎంఈఓ సేవలను కొనియాడారు. అలాగే ఉత్తమ కానిస్టేబుల్‌గా ఎంపికైన డి.మౌలాలిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీఐ కే.అజయ్‌కుమార్, ఎంఈఓ ఆంజనేయులు, ఎంఈఓ-2 మల్లు నాయక్, ఎస్సై పి.చౌడయ్య, కస్తూర్భా గాంధీ బాలిక విద్యాలయం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దద్దవాడలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు,జనవరి 27, ప్రభాతవార్త**

కొమరోలు మండలంలోని 33/11కేవీ తాటిచెర్ల మోటు సబేష్టన్ పరిధిలోని దద్దవాడ గ్రామంలో 28, 29 తేదీలలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆర్డిఎస్ఎస్ కొత్త లైన్లు వేస్తున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించవలసిందిగా కోరారు.

## కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షుడుగా కూకట్ల నామినేషన్ దాఖలు



**తాళ్లూరు, జనవరి 27,ప్రభాతవార్త**

క్వాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడుగా పదవికి కూకట్ల వీరబ్రహ్మం మంగళవారం నామినేషన్‌ను దాఖలు చేశారు. ఏపీ రాష్ట్రవ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో, ఆయన ఆన్‌లైన్ ద్వారా ఈ నామినేషన్‌ను సమర్పించారు.ఈ సందర్భంగా వీరబ్రహ్మం మాట్లాడుతూ రాష్ట్ర కేకేసీ చైర్మన్, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కైపు వెంకట కృష్ణారెడ్డి సహకారంతో నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత సమస్యలపై పోరాడటమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని యువతీ, యువకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ తనకు సహకరించాలని కోరారు. ఐవై సీ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో జరగబోయే ఓటింగ్‌లో తన మద్దతు ఇచ్చి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా యువతను కోరారు.

## గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**రాచర్ల, జనవరి 27 ,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రాచర్ల ఫారం గ్రామ సమీపంలో గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల పాఠశాల/ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ డి మేరీ మంజుల మంగళవారం తెలిపారు. 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, జూనియర్ ఇంటర్ తోపాటు 6 నుండి 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. జనవరి నెల 20నుండి ఫిబ్రవరి నెల 19వరకు ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవాలని వివరాలకు సెల్ నెంబర్ 97014 89190ను సంప్రదించాలని ఆమె కోరారు.

## ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### - ఏపీ టీచర్స్ గిల్డ్ డిమాండ్

**సింగరాయకొండ, జనవరి 27, ప్రభాతవార్త**

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షుడు కోడూరి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలో 2004 సెప్టెంబర్ 1వ తేదీ తరువాత సేవల్లో చేరిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ప్రాన్ (PRAN) నెంబర్లు కేటాయించాలని, అలాగే 2004కు ముందు సేవల్లో చేరిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పీఎఫ్ నెంబర్లు మంజూరు చేయాలని వారు కోరారు. ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల విద్యా సామగ్రిని ప్రభుత్వం సరఫరా చేయాలని పేర్కొన్నారు.పదవీ విరమణ పొందిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏ అరియర్స్, గ్రాట్యూటీని వెంటనే విడుదల చేయాలని, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు రావాల్సిన అన్ని రకాల డీఏ అరియర్స్‌ను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే ఎయిడెడ్ ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య కార్డులు జారీ చేయాలని, కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు, సంస్కృతం, హిందీ, పీఈటీ ఉపాధ్యాయులకు పదోన్నతి అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని కోరారు.

## నేషనల్ హ్యాండ్‌బాల్ పోటీలకు గీతం స్కూల్ విద్యార్థిని



**సింగరాయకొండ,జనవరి 27,ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత నవంబర్ నెలలో నిర్వహించిన అండర్-19 హ్యాండ్‌బాల్ పోటీల్లో గీతం స్కూల్ 9వ తరగతి విద్యార్థిని నామ ఆశ్రిజ ప్రతిభ చూపి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికైందని గీతం స్కూల్ చైర్మన్ లక్ష్మణ రావు మంగళవారం ఓ ప్రకటన లో తెలిపారు.ఫిబ్రవరి 1నుంచి 5 వరకు హిమాచల్‌ప్రదేశ్‌లో జరగనున్న నేషనల్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఆమెరాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది.ఈ సందర్భంగా లక్ష్మణరావు విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులకు చదువుతో పాటుక్రీడల్లోనూ ప్రాధాన్యత ఇస్తూ సర్వతో ముఖాభివృద్ధికి తమ సంస్థ కృషి చేస్తోందని ఆయన తెలిపారు. తమ స్కూల్ విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు.

### మండలాభివృద్ధికి మంత్రి స్వామి ఎనలేని

## కృషి వైసిపి అసత్య ప్రచారాలు మానుకోవాలి

### - మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు



**పొన్నలూరు, జనవరి 27, ప్రభాతవార్త**

పొన్నలూరు మండలాభివృద్ధికి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఎనలేని కృషి చేస్తున్నారని అది వైసిపి నాయకులకు కనిపించడం లేదని ఎద్దేవ చేశారు.201819 వ సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయకుండా పక్కన పెట్టిన ఘనత వైసీపీ పార్టీ దేనన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి ఊసెత్తలేని వైసీపీ నాయకులు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం పక్కన పెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడానికి నిధులు కేటాయింపజేస్తూ మండలం, నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధికి మంత్రి స్వామి, సత్య కృషి చేస్తున్నారని కొనియాడారు. మండలంలోని ప్రధాన రోడ్లకు, లింకు రోడ్లకు నిధులు కేటాయించి ఒక్కొక్కటి పూర్తి చేసుకుంటూ వస్తుంటే అవి చూడలేని వైసీపీ నాయకులు విమర్శలు చేయడం ఏమిటని, ఆ పార్టీ నాయకులు ప్రచారం చేసుకునే క్రెడిబిలిటీ ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన రోడ్లు, అభివృద్ధి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చకు తాము సిద్ధమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క వైసీపీ నాయకుడయినా అభివృద్ధి గురించి ఆలోచించి ఒక్క తట్ట మట్టి అయినా రోడ్లకు వేసి ఉంటే మండలానికి ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు.తాము అధికారంలో ఉన్నప్పుడు చేయలేని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం చేస్తుండటం చూసి ఓర్వలేని నాయకులు విమర్శించడం తగదన్నారు.ఇప్పటికయినా నాయకులు విమర్శించడం మానుకొని వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేసే ఎన్నికలలో ఓట్లు అడగడానికి వెళ్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## నిరుద్యోగులకు నైపుణ్యాలపై అవగాహన



**తాళ్లూరు, జనవరి 27, ప్రభాతవార్త**

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి నైపుణ్య అభివృద్ధిపై మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో డీబీఆర్ సీ రీజినల్ కో ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీబీఆర్ సీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎం. హేమ లత, మార్కెట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ జి.బాలచంద్రలు హాజరయ్యారు. హేమలత మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు మారుతున్న కాలం ఆధారంగా అప్డేట్ కావాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ట్రైనింగ్ సెంటర్స్‌ను ఉపయోగించుకొని ఉపాధి పొందాలని, పలు రకాల కోర్సులు ప్రభుత్వాలు అకామిడేషన్‌తో కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొంది ప్రతి ఒక్కరూ ఉపాధి పొందేలా తయారు కావాలని సూచించారు. డీఆర్డీఏ, మెప్మా ద్వారా జీవనోపాధులు మెరుగుపరచుకునేందుకు అనేక రకాలైన యూనిట్లు పెట్టుకోవచ్చన్నారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగాలు లేని యువకులకు బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బయ్య, సుజాత,కుమారి, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాలలో వార్షిక వేడుకలు



**తాళ్లూరు, జనవరి 27,ప్రభాతవార్త**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. తూర్పు గంగవరం, నాగంబొట్లపాలెం, బొద్దికూరపాడు, పలుగ్రామాల పాఠశాలలో వేడుకలు నిర్వహించారు.సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు వైఎస్సార్‌కే.ప్రసాదు, అంజలి,సుబ్బారావు,సొసైటీ చైర్‌పర్సన్ వి.సుబ్బయ్య, చాట్ల సురేష్, జాష్టి శివ,గిరి,ఎస్.సుబ్బారావు,మధు,గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఈ నెల 29వ తేది నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి వేడుకలు



**ఒంగోలు,జనవరి 27,ప్రభాతవార్త**

ప్రముఖ గాయనీ గాయకులచే సినీ సంగీత విభావరి మరియు గజల్స్ గానామృతం అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకల బ్రోచర్లు పి.డి.సి.సి. బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ఆవిష్కరించారు. అక్కినేని వర్ధంతి వేడుకలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కళ్ళగుంట కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటల నుండి ఒంగోలులోని సి.వి.ఎన్. రీడింగ్ రూమ్ ఆవరణలో ప్రముఖ గాయనీ గాయకులచే అక్కినేని నటించిన సినిమాల్లోని పాటలతో సినీ సంగీత విభావరి మరియు గజల్ శ్రీనివాస్ చే గజల్స్ విభావరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రముఖ గజల్ గాయకుడు, ట్రిపుల్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ కి నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు2026 అవార్డు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నగర కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు, కాకతీయ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ చందమామ హాస్పిటల్ డాక్టర్ కె. మురళీధర్ రెడ్డి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు శిద్దా సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.బ్రోచర్ ఆవిష్కరణలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు,అక్కినేని కళాపరిషత్తు ఉపాధ్యక్షులు తొట్టెంపూడి కృపారావు పాల్గొన్నారు. అక్కినేని అభిమానులు, పాతపాటల ప్రియులు, ఘంటసాల మాస్టర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరావు వర్ధంతి వేడుకలను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## కేంద్ర హామీ అమలు చేయాలంటూ బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మె

**- మార్కాపురంలో యూఎఫ్‌బియూ ఆధ్వర్యంలో ధర్నా- ర్యాలీ**



మార్కాపురం, జనవరి 27, ప్రభాతవార్త
ఐదు రోజుల పనిదినాలు కల్పించాలంటూ బ్యాంకు ఉద్యోగులు ఉధృతంగా పోరాటానికి దిగారు. బ్యాంకు యూనియన్లు పిలుపునిచ్చిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం మార్కాపురం పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం ఎదుట యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకింగ్ యూనియన్స్ ఆధ్వర్యంలో అన్ని బ్యాంకుల ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు సీఐటీయూ జిల్లా నాయకులు డీఎంకే రఫీ, నాగరాజు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్ర, షేక్ ఖాశిం, ఎస్ఎఫ్ఐ నాయకులు కె విజయ్, తదితర కార్మిక సంఘాల నాయకులు హాజరై సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు యూనియన్ నాయకులు కొత్తేర్వ కాశిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్థిక సంస్థలు, ఇన్స్యూరెన్స్ సంస్థలు ఇప్పటికే వారానికి ఐదు రోజులే పనిచేస్తుండగా, బ్యాంకులు మాత్రమే ఆరు రోజులు పనిచేయాల్సి రావడం అన్యాయం అన్నారు. తక్కువ సిబ్బందితో తీవ్రమైన పని భారం మోస్తూ బ్యాంకు ఉద్యోగులు సేవలందిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు యూనియన్ నాయకులు బుక్కే రాజానాయక్, ముత్యాల రమణారెడ్డి, సయ్యద్ అబ్దుల్లా, కృష్ణ, ఆదినారాయణ, టంగుటూరి హరిబాబు, నల్లబోతుల శ్రీను, చుండి అశోక్, ఎస్సీ–ఎస్టీ నాయకులు గండి దయాకర్‌తోపాటు మహిళా బ్యాంకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా అనంతరం బ్యాంకు ఉద్యోగులు స్టేట్ బ్యాంక్ నుండి గడియార స్తంభం వరకు ర్యాలీగా తరలివెళ్లి తమ డిమాండ్లను నినాదాల రూపంలో గట్టిగా వినిపించారు.

# లక్షలాది భక్తుల సౌకర్యాలపై వినతి

**- సబ్ కలెక్టర్‌ను కలిసిన కాటమరాజు ఆలయ కమిటీ**



మార్కాపురం, జనవరి 27,ప్రభాతవార్త
రానున్న మార్చి 18న జరగనున్న శ్రీ కాటమరాజు తిరునాళ్ల సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్, జాతీయ యాదవ సంఘ నాయకులు పిఎల్‌పి యాదవ్‌లు మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామిరెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా లక్షన్నర మందికి పైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల కల్పనకు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి అన్ని శాఖలను సమన్వయపరిచి తిరునాళ్లను సజావుగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఆలయానికి ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, బోరి గొర్ల గాలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నలో పంట మార్పిడి ముఖ్యం

**- వ్యవసాయ శాఖాధికారి షేక్ మహబూబ్ బాషా**



రాచర్ల, జనవరి 27 ప్రభాతవార్త
మొక్కజొన్న పంటలో పంటమార్పిడి ముఖ్యమని, మొక్కజొన్న గింజల పటిష్టతకు పొటాష్ వాడాలని మండల వ్యవసాయశాఖ అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. అనుమలవీడు, గంగంపల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి రైతులతో మాట్లాడారు. యూరియా అధిక మోతాదులో వాడారని ఇకపై వాడోద్దని రైతులకు సూచించారు. శనగ పంట కోతకు వచ్చే దశలో ఉందని త్వరలో పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది లలిత, హర్షవర్ధని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ విధులు మాత్రమే నిర్వహిస్తాం



రాచర్ల, జూన్ 27, ప్రభాతవార్త
సచివాలయ రెవెన్యూ విధులు మాత్రమే తాము నిర్వహిస్తామని మండల విఆర్వోల సంఘం ప్రతినిధులు మంగళవారం తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు వినతిపత్రం అందించారు. పనుల ఒత్తిడి కారణంగా తాము తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నామని ఒకపక్క రెవిన్యూ అధికారులు, మరో పక్క సచివాలయ అధికారులు వివిధ రకాల సర్వేలతో తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి ఒత్తిడి వల్ల చేయవలసిన పనులు కూడా చేయలేకపోతున్నామన్నారు. ఉదయం 10నుండి సాయంత్రం 5వరకు వర్క్ టు రూల్ ప్రకారం మాత్రమే విధులు నిర్వహిస్తామని 10కి ముందు 5తర్వాత నిర్వహించే ఏ కార్యక్రమాలకు తాము హాజరు కామని, రాష్ట్ర జిల్లా మండల విఆర్ఓల సంఘం ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఎస్ రంగయ్య, ఎస్ శివయ్య, ఈ వెంకటేశ్వర్లు, ఆర్ శివ పార్వతి, కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాచవరంలో పొలం పిలుస్తోంది



కందుకూరు జనవరి 27, ప్రభాతవార్త
మండలంలోని మాచవరంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వ్యవసాయశాఖ ఏవో అబ్దుల్ రహీం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సాగు చేస్తున్న ప్రత్తి మరియు మిరప పంటలను పరిశీలించారు. రసం పీల్చి పురుగులైన పెనుబంక, తెల్లదోమ, నల్లి తదితర చీడపీడలున్నట్లు గుర్తించారు. వీటి నివారణకు ఒక ఎకరానికి 20పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే నానో యూరియా పిచికారి చేసుకొని మొక్కల పెరుగుదల మరియు రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామఉద్యాన సహాయలు జగదీష్, గ్రామ నాయకులు చిరంజీవిరెడ్డితోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు

## ఈ నెల 31న కందుకూరు సర్వసభ్యసమావేశం



కందుకూరు జనవరి 27, ప్రభాతవార్త
ఈ నెల 31వ తేదీ శనివారం కందుకూరు మండల పరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రత్నజ్యోతి తెలిపారు. ఉదయం 11గం॥లకు మండల పరిషత్ ప్రాంగణంలో ఎంపీపీ ఇంటూరి సుశీలమ్మ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లులతోపాటు వివిధశాఖలబాధ్యతాయుతమైన అధికారులు హాజరు కావాలని ఆమె సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలపై సమీక్షించనున్నట్లు రత్నజ్యోతి పేర్కొన్నారు.

# సంస్థాగత కమిటీలలో అర్హులకి ప్రాధాన్యత

**- ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్**



కందుకూరు జనవరి 27, ప్రభాతవార్త
కందుకూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత కమిటీలను త్వరితగతిన పూర్తిచేయాలని వైసీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మండలబాధ్యులకు సూచించారు. ఇందులోఅన్ని సామాజికవర్గాలలో అర్హులైన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మంగళవారం పట్టణ వైసీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఇందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాలుతోపాటు పట్టణంలో త్వరితగతిగా వార్డు కమిటీలను పూర్తి చేయాలన్నారు. తద్వారా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఆ దిశగా కందుకూరు నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీ, ప్రతి వార్డులో కమిటీలు నిర్మాణం పూర్తి చేయాలని పార్టీకి పనిచేసిన వారికి అన్నివేళలా అండగా తానుంటానని బుర్రా కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అలాగే పార్టీకి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు టౌన్ పరిశీలకులు తోకల కొండయ్యతోపాటు పట్టణంలోని 2 నుంచి 10వరకు గల వార్డుల నాయుకులుతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## పొగడ్తలు విధి నిర్వహణలో బాధ్యతలు పెంచుతాయి - కమీషనర్



కందుకూరు జనవరి 27, ప్రభాతవార్త
పొగడ్తలు, ప్రశంసలు విధి నిర్వహణలో బాధ్యతలు పెంచుతాయని కందుకూరు మున్సిపల్ కమీషనర్ అనూషా అన్నారు. ఇటీవల కందుకూరు మున్సిపల్ కార్యాలయ పరిధిలోని వివిధ విభాగాలలో పనిచేసే పలువురు సిబ్బంది సేవాదృక్పథంతో పనిచేస్తున్నారు. వీరి పనితీరు ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉంది. వీరిని ప్రోత్సహించడంతోపాటు ఇతరులను ఆలోచింపచేయాలని కమీషనర్ అనూషా, డీఈ గణపతితోపాటు పలువురు అధికారులు భావించారు. ఇందుకోసం గణతంత్ర్యదినోత్సవ కార్యక్రమాన్ని వేదికగా చేసుకున్నారు. ఈ నేపద్యంలో సోమవారం జరిగిన గణతంత్రదినోత్సవ కార్యక్రమంలో సంబందిత సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా డీఈ గణపతి మాట్లాడుతూ రానున్న కాలంలో సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా సేవాభావంతో పనిచేయడానికి ఈ ప్రశంసాపత్రాలు దోహదపడతాయని అన్నారు. ఇవి పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యాలయ సీనియర్ సహాయకులు రమేష్‌బాబు, జమ్మీర్‌బాబు, చంద్రశేఖర్, జేఏవో శ్రీనివాసరావు, టైపిస్టు ఫరూఖ్, అటెండర్లు నాగరాజు, అశోక్, కంప్యూటర్ ఆపరేటర్ మురళి, ఐఎస్‌రావు సచివాలయం ప్లానింగ్ సక్రటరీ మహేష్, వెల్ఫేర్ సక్రటరీ బాలకృష్ణ, అడ్మిన్‌లు ప్రవీణ్, వెంకటనారాయణతోపాటు పట్టణంలోని సచివాలయాల్లో వివిధ హోదాల్లో ఉన్న సిబ్బందిస్వాతి, బాసిత్, శివకుమార్, అనిల్, అనూషా, రాంబాబు, సాయినాద్, వెంకటేశ్వర్లు, నాగమణి, నాగరాజు, ఆంజనేయులు, పార్క్, స్విమ్మింగ్‌పూల్, శానిటేషన్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 47 మందికి ఈ ప్రోత్సాహక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్‌వో రామయ్య, మేనేజర్ చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ గణపతితోపాటు మెప్మాసిబ్బంది పొదుపు మహిళలుపాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది మాట్లాడుతూ ప్రశంసాపత్రాలు తమ బాధ్యతలను పెంచాయన్నారు.

## బ్యాంకు ఉద్యోగులు సమ్మె



కందుకూరు జనవరి 25, ప్రభాతవార్త
కందుకూరులో మంగళవారం ప్రభుత్వరంగబ్యాంక్ ఉద్యోగులు సమ్మెచేశారు. 2023లో ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారానికి 5రోజులు మాత్రమే బ్యాంకుల పనిచేసే విధంగా ఒప్పందం చేసుకున్నారు. అయితే ఆ ఒప్పందం ఈనాటికి అమలు కాకపోవడంతో యూనైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కందుకూరులోని అన్నిరకాల ప్రభుత్వరంగ బ్యాంకు సిబ్బంది విధులకు గైరుహాజరై సమ్మెచేశారు.

## రాష్ట్రస్థాయి షటిల్ టోర్నమెంట్‌కి ఎంపికైన చీరాల క్రీడాకారులు



చీరాల, జనవరి 27, ప్రభాతవార్త
వచ్చే ఫిబ్రవరి నెలలో విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలకు చీరాల షటిల్ ఇండోర్ స్టేడియం క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం వారికి అభినందన సభ జరిగింది. ఈ నెల 25వ తేదీ ఆదివారం పర్చూరు ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా 52వ షటిల్ టోర్నమెంట్ ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. 75 ప్లస్ సింగిల్స్ విజేతగా తుపాకుల నాగేశ్వరరావు 75 ప్లస్ డబుల్‌విన్నర్స్‌గా జి.నాగిరెడ్డి, టి.నాగేశ్వరరావు ఎంపికయ్యారు. 35 ప్లస్ ఉమెన్స్ విభాగంలో కె.కిరణ్మయి విన్నర్‌గా, 35 ప్లస్ డబుల్స్ మహిళా విభాగంలో కే.కిరణ్మయి, సీహెచ్ మేరీ ప్రియ విన్నర్స్‌గా నిలిచారు. 60 ప్లస్ పురుషుల విభాగంలో కే.ఎస్ మూర్తి విన్నర్‌గా, 60 ప్లస్ పురుషుల విభాగంలో ఆర్కే నాయుడు, కేఎస్ మూర్తి ఎంపికయ్యారు. వీరిని సీనియర్ షటిల్ క్రీడాకారులు డాక్టర్ ఐ.బాబురావు, డాక్టర్ హనుమాన్, డాక్టర్ శంకర్‌రెడ్డి, బట్ట మోహన్‌రావు, ఊటుకూరు సత్యనారాయణ, మద్దు కేదార్నాథ్, జీవీ నాగేశ్వరరావు, పవన్, శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# జడ్పీ స్కూల్ నందు ఆత్మీయ వీడ్కోలు




వేటపాలెం, జనవరి 27, ప్రభాతవార్త
వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం 9వ తరగతి విద్యార్థుల పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు ఫంక్షన్, వార్షికోత్సవం ఫంక్షన్ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలియజేశారు. మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు 146 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. వీరికి ఆయా సబ్జెక్టు టీచర్లు మంచి మార్కులు సాధించేందుకు విలువైన సూచనలు ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులు కూడా ఆనందంగా తిలకించారు.

### ఉత్తమ గ్రామ సేవకుడిగా నాగూర్ వలి



సీఎస్‌పురం, జనవరి27, ప్రభాతవార్త
మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన షేక్ నాగూర్‌వలి ఉత్తమ గ్రామసేవకుడిగా అవార్డు అందుకున్నారు. సీఎస్‌పురం పంచాయతీలో గ్రామ సేవకుడిగా పని చేస్తున్న నాగూర్ వలి చేసిన సేవలకు వచ్చి ఈ అవార్డును అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ సేవకుడి అవార్డును నాగూర్ వలి అందుకున్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ బహుకరించిన సర్పంచ్ శ్యామలమ్మ



సీఎస్‌పురం, జనవరి 27 ప్రభాతవార్త
మండలంలోని అంబవరం జడ్పీహెచ్ఎస్‌లోని 35 మంది విద్యార్థులకు ఏ కొత్తపల్లి సర్పంచ్ ముప్పాళ్ళ శ్యామలమ్మ స్పోర్ట్స్ డ్రెస్‌ను బహుకరించారు. ఈ పాఠశాలలో ఫిబ్రవరి 14న జరగనున్న పూర్వ విద్యార్థుల సమావేశాన్ని పురస్కరించుకుని పాఠశాల స్థాయిలో స్పోర్ట్స్ మీట్‌నిర్వహిస్తున్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటున్న విద్యార్థుల కోసం సర్పంచ్ శ్యామలమ్మ రూ.26వేలు విలువ చేసే స్పోర్ట్స్ డ్రెస్‌ను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పాళ్ళ శ్యామలమ్మ, హెచ్‌ఎం షేక్ షరీఫ్, కమ్మనేనతి వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపవనిలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు

**- స్థలాన్ని పరిశీలించిన వైసీపీ ఇన్‌చార్జి బుర్రా - బాధితులకు అండగా నిలిచిన బుర్రా**

**- రెవెన్యూ, పోలీసు, టీడీపీ కనుసన్నల్లో పని చేయడాన్ని ఖండించిన బుర్రా**



లింగసముద్రం, జనవరి 27, ప్రభాతవార్త
మండలంలోని పెద్ద పవని గ్రామంలో గ్రావెల్, ఇసుక తవ్వకాలు మితిమీరి పోయాయి. వాగులు, వంకలు అయిపోయి ఇప్పుడు పంట పొలాల్లో మామిడి తోటల్లో అనుభవదారులను లెక్కచేయకుండా బెదిరిస్తూ అన్ అప్రూవ్డ్ ల్యాండ్స్‌కు లక్షలు డబ్బులు తీసుకుని రాత్రింబవళ్ళు గ్రావెల్ అక్రమంగా పర్మిషన్ లేకుండా తరలిస్తున్నారు. ఒక ప్రజా ప్రతినిధి అయిన లింగసముద్రం మండలం జడ్పీటీసీ సభ్యులు నళిని పద్మ ల్యాండ్‌లో కూడా తవ్వకాలు జరిపారు. ఎవరైనా అధికారి వెళ్లి అడిగితే మీకు ఫొటోస్ మాత్రమే కావాలి కదా తీసుకుని వెళ్ళండి ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని బెదిరిస్తున్నారు. మంగళవారం మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ వెళ్లి గ్రావెల్ అక్రమాల తవ్వకాలను పరిశీలించి దానిని ఖండించి బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ నాయకులు గణేశం గంగిరెడ్డి, ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, మండల వైసీపీ అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చీమల శ్రీను, కాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా విద్యార్థులకు అందజేత



కొనకనమిట్ల, జనవరి 27, ప్రభాతవార్త
మండలంలోని వద్దిమడుగు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని హిందీ ఉపాధ్యాయురాలు ప్రసన్న దేవి తన తాతానిశాంత్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. ఈ ప్యాకెట్లను తొలుత ప్రధానోపాధ్యాయులు తాళ్లూరి నరసింహారావు పంపిణీ ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన ఆటలు పోటీల్లో విద్యార్థులందరికి బహుమతులు ప్రధాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మజ, నందిని, మల్లయ్య, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ మహిళా నేత అచ్చమ్మకు ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి నాగార్జున



సంతనూతలపాడు, జనవరి 27, ప్రభాతవార్త
మద్దిపాడు మండలం తెల్లబాడు గ్రామానికి చెందిన వైసీపీ మహిళా నేత జమళ్లమూడి అచ్చమ్మకు మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున తదితరులు ఘన నివాళులర్పించారు. తెల్లబాడు గ్రామంలో అచ్చమ్మ మృతదేహాన్ని మాజీ మంత్రి నాగార్జున సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణా కోటిరెడ్డి, ఎంపీటీసీ మేరిగ పద్మ, మద్దిపాడు మండల వైసీపీ ఉపాధ్యక్షులు నాదెండ్ల మహేష్, వైసీపీ నేతలు మేరిగ వెంకటరావు, రామాంజనేయులు, పోలినేని వెంకటరావు తదితరులు పాల్గొని ఆమెకు నివాళులర్పించారు.

## మద్దిపాడు ప్రభుత్వ హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



సంతనూతలపాడు, జనవరి 27, ప్రభాతవార్త
మద్దిపాడు ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం నాడు ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి హెచ్‌ఎం మాల్యాద్రి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు భాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హెచ్‌ఎం మాల్యాద్రి కోరారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలను పీడీ వనజ, ఉపాధ్యాయులు సుబ్బారావు, అమర్నాథ్ తదితరులు పర్యవేక్షించారు.

## మంత్రి లోకేష్ పాదయాత్ర మూడేళ్లు అయిన సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు



సంతనూతలపాడు, జనవరి 27, ప్రభాతవార్త
రాష్ట్ర విద్య, ఐటీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు చేపట్టిన పాదయాత్ర నేటితో మూడేళ్లు అయిన సందర్భంగా సంతనూతలపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి యువగళం పాదయాత్ర 97 నియోజకవర్గాల్లో 124 రోజులు పాటు విజయవంతంగా జరిగిందని సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు పేర్కొన్నారు. దీని వల్ల 90 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారన్నారు. ముఖ్యంగా నేటి మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ మంత్రి లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో తుడుచుకుపెట్టి పోయిందన్నారు. నేడు మంత్రి లోకేష్ దేశ విదేశాల నుండి పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువస్తున్నారని అన్నారు. యువగళం పాదయాత్రను రాష్ట్రంలో దిగ్విజయంగా పూర్తి చేసి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మంచి పేరును తీసుకువచ్చిన మంత్రి లోకేష్‌కు ఈ సందర్భంగా హరిబాబు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్‌బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, టీడీపీ నాయకులు మట్టా పోలిశెట్టి, నాదెండ్ల ఆంజనేయులు, పొన్నం భాస్కరరావు, పి.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ రాజాబాబు నుండి ఉత్తమ అవార్డు అందుకున్న జిల్లా కోఆర్డినేటర్ బూచి శ్రీను



సంతనూతలపాడు, జనవరి 27, ప్రభాతవార్త
గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఒంగోలు పోలీసు గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌షన్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల జిల్లా కోఆర్డినేటర్ బూచి శ్రీను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు నుండి ఉత్తమ అవార్డును అందుకున్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, కెనరాబ్యాంకు లీడ్ డిస్టిక్ మేనేజర్ డి.రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీకంచి కామకోటి శంకర విద్యాలయ చైర్మన్ వెంపటి కుటుంబ శాస్త్రికి పద్మశ్రీ పురస్కారం

**- ఏపీకి చెందిన నలుగురిలో వెంపటి కుటుంబ శాస్త్రి ఒకరు**

**- ఆనందం వ్యక్తం చేస్తున్న పాఠశాల సిబ్బంది, బోర్డు మెంబర్లు**



కొనకనమిట్ల, జనవరి 27, ప్రభాతవార్త
మార్కాపురం జిల్లా పొదిలి మండలం ఒబులక్కపల్లె గ్రామంలో నెలకొన్న శ్రీ కంచి కామకోటి శంకర విద్యాలయ చైర్మన్ వెంపటి కుటుంబ శాస్త్రి కి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించింది. పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల బోర్డు మెంబర్ మాచవరపు మణిశర్మ అన్నారు. ప్రముఖ సాహితీవేత్తగా ఈ అరుదైన గౌరవందక్కిందని ప్రస్తుతం శ్రీ చంద్రశేఖరసరస్వతి విశ్వ మహా విద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారని ఆయన తెలిపారు. సంస్కృతాభివృద్ధికి ఎనలేని సేవ చేశారని, 16వ శతాబ్దానికి చెందిన వారణాసి ధర్మసూరిపై పరిశోధన అద్వైత వేదాంతాలపై అనేక పరిశోధనలు చేశారన్నారు. ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉందని వారి సేవలు, పరిశోధనలు ఇంకా చేసి ఎనలేని కీర్తి సాధించాలని ఆయన అన్నారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులకు వారి గొప్పతనం గురించి వివరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పద్మశ్రీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో ఈశ్వరమ్మ



కొనకనమిట్ల, జనవరి 27, ప్రభాతవార్త
మండలంలోని వెలిగండ్ల ఏప ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో ఈశ్వరమ్మ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు, రికార్డులను పరిశీలించారు. పాఠశాల పరిశుభ్రత, టాయిలెట్స్ నిర్వహణ, మధ్యాహ్న భోజన తీరు తెన్నులను నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ షేక్ జి.మస్తాన్‌ను ఉపాధ్యాయ సిబ్బందిని విద్యార్థులను అభినందించారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం

**- టీడీపీ పార్లమెంట్ కమిటీ శిక్షణా తరగతుల్లో ఎమ్మెల్యే ఏలూరి**



మార్టూరు, జనవరి 27, ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, క్రమశిక్షణతో అంకితభవంతో పని చేసే కార్యకర్తలే పార్టీకి ప్రాణమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ శిక్షణా తరగతుల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కావాలంటే జిల్లాస్థాయి నుంచే పటిష్టమైన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పార్టీకి ఒక సైన్యాధిపతి లాంటివాడని పేర్కొంటూ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. సోషల్ మీడియా, ప్రత్యక్ష కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని సూచించారు. 2029 ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ప్రతి బూత్‌ను బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహా పలువురు పార్టీ నేతలు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### పర్చూరు వైసీపీ ఇన్‌చార్జి మధుసూదన్‌రెడ్డిని కలిసిన మండల నాయకులు



మార్టూరు, జనవరి 27, ప్రభాతవార్త
పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి గాదె మధుసూదన్‌రెడ్డిని మార్టూరు మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ సమస్యలను వివరించారు. మార్టూరు మండలంలోని డిజిటల్ కన్వీనర్లుగా అట్లూరు వెంకయ్య, భూక్య చిన్న నాయక్, ఎంపిక అయినటువంటి వారికి దిశానిర్దేశం చేశారు. వీరిని మార్టూరు మండలంలోని గ్రామ కమిటీలను ఆ గ్రామ అధ్యక్షులను కలిసి మార్టూరు గ్రామ అధ్యక్ష అడక రంగయ్యను, మండల పరిశీలకులు మువ్వల రాంబాబుని మండల కన్వనర్‌ను డిజిటల్ చేయాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్టూరు మండల నాయకులు, గ్రామ పరిశీలకులు జంద్రాజుపాలి మోషే, మైలా చిన్న నాగేశ్వరరావు, అట్లూరి జైపాల్ ఉన్నారు.

8_8.qxd 1/27/2026 11:59 PM Page 1



## పారిశుధ్యం, నీటి సరఫరా సేవలు నిరంతరం అందాలి

**- మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్**



**కనిగిరి, జనవరి 27, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలో పారిశధ్యం, నీటి సరఫరా సిబ్బంది ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు నిరంతరంగా అందించాలని మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ ఆదేశించారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని చింతలపాలెం, శంఖవరం, ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లో వీధి లైట్లు సక్రమంగా పని చేసేలా చూడాలని, కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రహదారుల ఇరువైపులా పెరిగిన చిల్లచెట్లు, పిచ్చి మొక్కల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రజలు ఫిర్యాదు చేయగా, వాటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వార్డులలో నెలకొన్న సమస్యలను ప్రజల నుండి నేరుగా తెలుసుకుని గ్యాంగ్ వర్క్ ద్వారా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని శానిటరి ఇన్‌స్పెక్టర్‌కు సూచనలు జారీ చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించనున్న జల సంరక్షణ మాసం కార్యక్రమంలో భాగంగా నీటి సరఫరా ట్యాంకులను శుభ్ర పరచాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ముత్తుములవారి వీధిలో వాడకంలో లేని మురుగు చేతి పంపును తొలగించాలని సూచించారు. పారిశుధ్యం,విద్యుత్,నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను సంబంధిత సచివాలయాల్లో ఫిర్యాదు చేయాలని,వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి నిర్ణీత గడువులో పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం తీగలగొందిలోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసి ఆహార నాణ్యత, పరిశుభ్రత, సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు శుభ్రమైన నాణ్యమైన భోజనం అందేలా పర్యవేక్షణ కొనసాగించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శంఖవరం 3వ వార్డులో తాగునీటి సంక్షోభం

**- సాగర్ నీళ్లు వదలాలని ప్రజల డిమాండ్**

**కనిగిరి, జనవరి 27, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణ పరిధిలోని శంఖవరం 3వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రమవుతోంది. సాగర్ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు వారి అవసరాల కోసం ప్రజలు మినరల్ వాటర్‌పై ఆధారపడాల్సి వస్తోందని వాపోతున్నారు. ఒక్కో కేన్‌కు రూ.30 చెల్లించి నీరు కొనుగోలు చేయాల్సి రావడం ఆర్థిక భారం పెంచుతోందని వార్డు ప్రజలు తెలిపారు. పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సాగర్ నీటి సరఫరాను పునరుద్ధరించి శాశ్వత పరిష్కారం కల్పించాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. ప్రజలకు కనీస అవసరమైన తాగునీరు అందేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహణ

**- రైతులు ఏపీఏఐఎంఎస్‌లో నమోదు తప్పనిసరి**





**కనిగిరి, జనవరి 27, ప్రభాతవార్త**
కనిగిరి మండలంలోని తక్కెళ్ళపాడు, చిన్న అలవలపాడు గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంనిర్వహించారు. మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్, గ్రామ వ్యవసాయ సహాయకులు యు.కిషోర్, భారతి, గ్రామాల రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సాగులో ఉన్న వరి, శనగ, మినుము, మిరప పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతు సేవ కేంద్రంలో గ్రామ సభ నిర్వహించి రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ ప్రతి రైతు ఏపీఏఐఎంఎస్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు కావాలని సూచించారు. ఏపీఎఫ్ఆర్ పెండింగ్‌లో ఉన్న రైతులు వాటిని పూర్తి చేయించుకోవాలని తెలిపారు. రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేశారు. రబీ 2025-26 సీజన్‌లో మొత్తం 24,263 ల్యాండ్ పార్సిల్‌ల పంట నమోదు కోసం గ్రామ వ్యవసాయ సహాయకులు లాగిన్‌లోకి వచ్చారని, ఈ ప్రక్రియను ఫిబ్రవరి 22 లోపు పూర్తి చేయాలని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించి నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### రెవెన్యూ శాఖలో ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానించిన బైరెడ్డి, దారపనేని



**పామూరు, జనవరి 27, ప్రభాతవార్త**
పామూరు మండల రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలందించిన పామూరు మండల తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, ఆర్ఐ శ్రీరామ్ అజయ్‌కుమార్‌లను మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు పట్టు వస్త్రంతో సన్మానించి అభినందనలు తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా స్థాయిలో తొలి సారిగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మండల ప్రజలకు వివిధ సేవలు అందించినందుకు గాను జిల్లా అధికారులు తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, ఆర్ఐ శ్రీరామ్ అజయ్ కుమార్‌లను జిల్లా అధికారులు వారికి ఉత్తమ పురస్కార అవార్డులు అందజేయడం హర్షించదగ్గ పరిణామం అని బైరెడ్డి, దారపనేని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పురస్కారాలు అందుకోవాలని వారివురు ఆకాంక్షించారు. అదే విధంగా పామూరు పట్టణ వీఆర్వో మండ్ల శ్రీనివాసులు, వీఆర్ఏ మెడబలిమి రమేష్‌లను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరబోయిన గిడ్డయ్య యాదవ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన దారపనేని, బైరెడ్డి



**పామూరు, జనవరి 27, ప్రభాతవార్త**
వార్త జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కార్యాలయంలో మాజీ కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త దినపత్రిక సమాజానికి ఉపయోగకరమైన సమాచారాన్ని అందిస్తూ విశ్వసనీయ పత్రికగా నిలుస్తోందని అభినందించారు. ప్రజలకు సమయానుకూల సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమని పేర్కొన్నారు. పామూరు మండల వార్త రిపోర్టర్ సయ్యద్ జిలాని భాష వారిద్దరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వెదుళ్ళ చెరువుకు బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

**- వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్‌బాబు**



**వెలిగండ్ల, జనవరి 27, ప్రభాతవార్త**
కనిగిరి డిపో నుండి ఇది వరకు వెదుళ్ళచెరువు సర్వీసు బస్సు మూడు ట్రిప్పులు తిరిగేది.ఈ మధ్య కాలంలో సదరు సర్వీసులు నిలుపుదల చేయడం వలన విద్యార్థులకు, ఉద్యోగస్తులకు ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉందని కనిగిరి డిపో మేనేజర్‌కు వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్‌బాబు మంగళవారం వినతిపత్రం అందజేశారు. సురేష్ మాట్లాడుతూ వెలిగండ్ల నుండి ఉదయం 10.30గంటలకు బస్సు వెళ్తే తిరిగి సాయంత్రం 4 గంటల వరకు ఎటువంటి బస్సు సర్వీసులు లేవని అన్నారు. కావున విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజల సౌకర్యార్థం ఇంతకుముందు ఉన్న వెదుళ్ళ చెరువు సర్వీసును పునరుద్ధరించాలని అదే విధంగా సీఎస్‌పురం బస్సులు వయా మొగుళ్లూరు మరపగుంట్ల వెళ్లే బస్సులను వెలిగండ్ల మండలం హెడ్ క్వార్టర్ నుండి వెళ్లే విధంగా చూడాలని కోరారు. మార్కాపురం జిల్లా అయినందున కనిగిరి నుండి వెలిగండ్ల మీదుగా నాగులవరం, గుడిపాటిపల్లి, నందనవనం, వేములపాడు, తాడివారిపల్లి, తర్లుపాడు మీదుగా జిల్లా హెడ్ క్వార్టర్ అయిన మార్కాపురంకు బస్సును నడిపించగలరని వినతిపత్రం ద్వారా డిపో మేనేజర్‌కి అర్జీ ఇవ్వడం జరిగింది.

### కొండ గురునాథస్వామి తిరుణాలకి వేముల గ్రామంలో టీడీపీ ప్రభ ఏర్పాటు

**- జెండా బాతటానికి తరలి వెళ్లిన టీడీపీ నాయకులు**



**ముండ్లమూరు, ప్రభాతవార్త**
నూజండ్ల మండలంలోని రవ్వవరం గ్రామంలో కొండ గురునాథ స్వామి తిరుణాల ఫిబ్రవరి 1వ తేదీన జరుగుతుండగా,ఈ సందర్భంగా మండలం లోని వేముల గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రభని ఏర్పాటు చేసేందుకు ఆదివారం ర్యాలీగా బయలుదేరి కొండ గురునాథ కొండ దగ్గర టీడీపీ జెండాని బాతటం జరిగింది. ఈ తిరుణాల పల్నాడు ప్రకాశంజిల్లాలకి సంబంధించిన తిరుణాల కాబట్టి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని దేవుని దర్శించుకుంటారు. ఈ కార్యక్రమంలో వేముల గ్రామంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అవార్డు సాధించిన సిబ్బందికి సన్మానం



**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ తరుపున వ్యవసాయ మాఎ్కట్ కమిటీ, దర్శి కార్యాలయం నందు పని చేయుచున్న ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పి.పద్మ శేఖర్ కి, ఔట్ సోర్సింగ్ డేటాఎంట్రీ ఆపరేటర్ అయిన వి.శ్రీకాంత్‌రెడ్డిలకు ఉత్తమ ఎంప్లాయి అవార్డు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నందున వారిని మార్కెట్ కమిటీ, కార్యాలయంలో చైర్మన్, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దారం నాగవేణి సుబ్బారావు, సూపర్‌వైజర్లు మస్తాన్‌రావు, పి.కపిల్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్టీఓ అధికారి మల్లేశ్వరి



**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**
దర్శిలోని సబ్‌ట్రెజరర్ ఆఫీసులో ఎస్‌టీఓ అధికారిగా పని చేస్తున్న యు.మల్లేశ్వరికి ఉత్తమ సేవా అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలకి ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డుని మల్లేశ్వరి అందుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశ్వరికి పలువురు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న తహసీల్దార్ శ్రావణ్ కుమార్



**దర్శి ,జనవరి 27, ప్రభాతవార్త**
దర్శి తహసీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్‌కు ఉత్తమ సేవా అవార్డు లభించింది. ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు,జేసీల చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్‌కి వీఆర్వోలు, డీటీ, ఆర్ఐ రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న బ్రేక్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్



**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**
దర్శిలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న ఎంవీఐ పి.రవికుమార్‌కి ఉత్తమ సేవా అవార్డు లభించింది. ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్‌కి ఎంవీఐ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న సీఐ రామారావు



**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**
దర్శిలోనే సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న సీఐ రామారావుకి ఉత్తమ సేవా అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రామారావుకి పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపారు.

### ఉత్తమ సేవా అవార్డు అందుకున్న విద్యాశాఖ అధికారి రమాదేవి



**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**
దర్శి మండల విద్యాశాఖాధికారిగా పని చేస్తున్న ఎంఈఓ-2 రమాదేవికి ఉత్తమసేవా అవార్డు లభించింది.ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రమాదేవికి ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## యువగళానికి మూడేళ్లు..

**- ప్రజా ఉద్యమానికి నేతృత్వం వహించిన మంత్రి నారా లోకేష్‌కి శుభాకాంక్షలు తెలిపిన దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి**

**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**
ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా యువతను ఉద్యమ మార్గంలో నిలబెట్టిన యువగళం పాదయాత్రకు మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్‌కి దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. అధికారంలో లేకపోయిన ప్రజల పక్షాన నిలబడి, రాష్ట్రాన్ని వైసీపీ అరాచక పాలన నుంచి విముక్తి చేయాలనే సంకల్పంతో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయ దిశనే మార్చిందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంఅభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తుందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆకాంక్షించారు.

## సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై శిక్షణా



**దర్శి, జనవరి 27, ప్రభాతవార్త**
దర్శిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో వివిధ పంటలలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై మానవ వనరుల శిక్షణా కార్యక్రమాన్ని కేంద్రియ సమగ్ర సస్య సంరక్షణ కేంద్రం, విజయవాడ వారి సౌజన్యంతో కేవీకే,హెడ్ డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కే.వీరయ్య చౌదరి,సహా వ్యవసాయ సంచాలకులు (సస్యరక్షణ) కేంద్రియ సమగ్ర సస్య సంరక్షణ కేంద్రం మాట్లాడుతూ వివిధ రకాల చీడ పీడల అన్ని రకాల పంటలకు తీవ్రమైన ముప్పు కలిగిస్తాయని, రైతులు సహజంగా ఈ ముప్పును నియంత్రించడానికి రైతులు విచ్చలవిడిగా రసాయనిక పురుగు మందులను పిచికారి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేవీకే హెడ్ డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పంటలలో వచ్చే చీడ పీడలు వాటి యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, ఏపీపీఓ(డబ్ల్యూ) కేంద్రియ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, విజయవాడ, వివిధ శాఖల అధికారులు బాలాజీ నాయక్, ఏడీఏ రాధా, వెంకటేశ్వర్లు, శ్రీరామ్, హెచ్ఆర్ఎస్, రైతులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు చేసుకోవాలి

**- వ్యవసాయాధికారి తిరుమలరావు**



**ముండ్లమూరు, జనవరి 27, ప్రభాతవార్త**
మండలంలోని ఉమామహేశ్వరపురం, నాయుడుపాలెం,పసుపుగల్లు,పెద్దఉల్లగల్లు, పులిపాడు గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తిరుమలరావు మాట్లాడుతూ రవీ 2025-26 లో సాగు చేసిన పంటలను ఈ పంట నమోదు చేయాలని చెప్పారు. రైతులందరూ రైతు నమోదు సంఖ్య కలిగి ఉండాలని రైతు మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యానశాఖ సహాయకులు ఆఫ్రిన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎఫ్ఎంటీ మురళి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణ కో- ఆర్డినేటర్‌గా సందిరెడ్డి



**అద్దంకి, జనవరి 27, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా అద్దంకి కి చెందిన సందిరెడ్డి కొండలరావును నియమిస్తూ ట్రస్టు చైర్మన్ దాసరి శ్రీనివాసులు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. హిందూ ధర్మవ్యాప్తి కొరకు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న పలు ఆధ్యాత్మిక,ధార్మిక కార్యక్రమాలకు సేవలు అందించేందుకు గాను ఈ నియామకం జరిగింది.

## తహసీల్దారుకు డిమాండ్ పత్రాన్ని అందజేసిన గ్రామ సర్వేయర్లు



**కొరిసపాడు,జనవరి 27,ప్రభాతవార్త**
చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని మండలంలోని గ్రామ సర్వేయర్లు మంగళవారం తహసిల్దార్ జి వి సుబ్బారెడ్డి కి తమ డిమాండ్‌ల పత్రాన్ని అందజేశారు. అనంతరం గ్రామ సర్వేయర్లు తమ డిమాండ్ ల గురించి మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థలో తమతో పాటు రిక్రూట్ అయిన ఇతర విభాగాల ఉద్యోగుల వలె ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన సర్వేయర్లకు సమాన పే రోల్ తో కనీసం 32 వేల రూపాయలు బేసిక్ పే మంజూరు చేయాలన్నారు. గ్రామ సర్వేయర్ ఉద్యోగ అర్హత కనీసం ఐటిఐ, బీటెక్ సివిల్స్ గా ఉండాలన్నారు. రీ సర్వే విధులలో పాల్గొంటున్నందుకు టెక్నికల్ అలవెన్స్, లాప్ టాప్ లు,రోవర్లు, స్టేషనరీ సామాగ్రి సరఫరా చేయాలన్నారు. రీ సర్వే విధులకు సంబంధించిన టి ఏ, డి ఏ లు మరియు ఇతర బకాయిలు చెల్లించాలన్నారు. ఇతర సచివాలయం ఉద్యోగులకు అందిస్తున్న ప్రయోజనాలన్నీ గ్రామ సర్వేయర్లకు కూడా వర్తింప చేయాలన్నారు.ఉద్యోగుల విలీన ప్రక్రియలో భాగంగా 4722 మంది గ్రామ సర్వేయర్లను మిగిలిన శాఖలలో విలీనం చేయాలన్నారు. ఇలాంటి పలు డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయాలంటూ ఆ పత్రాన్ని తహసిల్దారుకు అందించామన్నారు. పదోన్నతుల, బేసిక్ పే విధానాల గురించి ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చేవరకు రీ సర్వేలో పాల్గొన రాదని తమ రాష్ట్రనాయకత్వం నిర్ణయించిందని తెలిపారు. కేవలం మీసేవ సిటిజన్ సర్వీసెస్,గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా అప్పగించిన సాధారణ సర్వేలను మాత్రమే చేస్తామన్నారు. కోరికల సాధనకై తహసిల్దార్ కు డిమాండ్ పత్రం అందించిన గ్రామ సర్వేయర్లలో ఇమ్మానుయేల్ ,అనుదీప్, శేఖర్ ప్రవల్లిక ,శివశంకర్, ఇమ్మానుయేల్, ఆనంద్‌లు ఉన్నారు.

## మొక్కజొన్నలో ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలి



**అద్దంకి, జనవరి 27, ప్రభాతవార్త**
మొక్కజొన్నలో ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు సూచించారు. కోటికలపూడి, కుంకుపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ నత్రజని ఎరువులు అధికం వాడకం వలన భూమి చౌడు బారుతుంది అని తెలిపారు. అధిక నత్రజని వలన పురుగు ఉధృతి కూడా పెరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ ఉద్యాన సహాయకురాలు సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్ షిప్‌ల విద్యార్థుల వివరాలు

**అద్దంకి , జనవరి 27, ప్రభాతవార్త**
విద్యోన్నతి పౌండేషన్ ద్వారా ఈ నెల 4 వ తేది మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2026-28 2 సం.ల విద్యా కాలానికి సంబంధించి మెరిట్ స్కాలర్ విద్యార్థుల వివరాలను మంగళవారం స్థానిక కమటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని మన్నం త్రిమూర్తులు కార్యాలయంలో విద్యోన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ డి వీరనారాయణ ప్రకటించారు.ఈ సందర్భంగా నారాయణ మెరిట్ లిస్ట్ వివరాలను తెలియ జేస్తూ ఇంకొల్లు మండలం - 6 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. అద్దంకి మండలం - 6 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. జె పంగులూరు మండలం - 7 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. అన్ని మండలాలను కలిపి ఇప్పటివరకు మొత్తం ఎంపికై ప్రకటించబడిన విద్యార్థులు 19 మంది ఉన్నారని తెలిపారు. మొత్తం స్కాలర్‌షిప్ లు రూ.3,50,000 ఇవ్వనున్నట్లు తెలిపారు.వాటిలో డా.శర్మిల ప్రియాంక ద్వారా 15 మంది విద్యార్థులకు 3 లక్షల రూపాయలు, ఇతర దాతల ద్వారా 4 గురు విద్యార్థులకు 50 వేల రూపాయలు చొప్పున మొత్తం ఈ స్కాలర్‌షిప్ లను ఇంటర్మీడియట్ లేదా సమానమైన కోర్సులో రెండు సంవత్సరాల చదువుకుప్రవేశం పొందిన తరువాత విద్యార్థులకు విడుదల చేయబడుతుందని తెలిపారు. మండలంలోని చక్రాయ పాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి మారం ఈశ్వరరెడ్డి, డి.ఝాన్సీ నాగవెంకటసాయి, ఎస్‌పిజిజిహెచ్ఎస్ అద్దంకికి చెందిన ఆర్.జెస్సిత, తిమ్మాయిపాలెంకు చెందిన అవినాష్, కాపులూరి అఖిల్, యు. గౌరి ప్రియలు ఎంపిక అయ్యారు.

## డ్రైన్‌ల ప్రక్షాళనకు అధిక ప్రాధ్యాన్యం - స్వచ్ఛ్‌భారత్ డైరెక్టర్



**అద్దంకి , జనవరి 27,ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర "కార్యక్రమంలో భాగంగా విద్యుత్‌శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు అద్దంకి పట్టణాన్ని స్వచ్ఛ అద్దంకిగా తీర్చి దిద్దడానికి స్వచ్ఛాంధ్రాకార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మి శ్రీనివాస్,ప్రత్యేక దృష్టిసారించారు. ఈ కార్యక్రమంలో మొదట గా అద్దంకి లోనీ డ్రైనేజీ వ్యవస్థ క్లీనింగ్ చేయాలనే సంకల్పించారు, ఇందుకోసం అద్దంకి మున్సిపల్ కమీషనర్ సహాయ సహకారములతో కొంతమంది ప్రత్యేక వర్కర్స్ బృందం ఏర్పాటు చేసి అద్దంకి పట్టణం లోని 1 వ వార్డ్ నుండి 20 వ వార్డ్ వరకు ఈ డ్రైనేజీ క్లీనింగ్ కార్యక్రమం మంగళవారం ఉదయం ఒకటో వార్డ్ మోలాలి నగర్ నుండి చేపట్టడం జరిగింది. అంతేకాకుండా ప్రజలు కూడా వారి గృహాలనుండి వచ్చే వ్యర్థ పదార్థాలను విధిగా వారింటికి వచ్చే పారిశుధ్య కార్మికునీకి అందించాలే తప్ప ఎక్కడ పడితే అక్కడ పడవేయడం వల్ల ఆ వ్యర్థ పదార్థాలు డ్రైనేజీ వ్యవస్థకు ఆటంకం కలిగించేవిగా మారుతున్నాయి అనీ, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి అనీ వాటి వల్ల కలిగే దుష్ఫలితాలను కూడా ప్రతి ఇంటికి తెలియజేస్తూ ఒక అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న లక్ష్మిశ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ రవీంద్ర,శానటరీ ఇన్స్పెక్టర్, సచివాలయం శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## మరో గ్రంధాలయ ఉద్యమ బస్సుయాత్ర కరపత్ర అవిష్కరణ



**అద్దంకి , జనవరి 27, ప్రభాతవార్త**
హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో మరో గ్రంథాల ఉద్యమంలో భాగంగా హైదరాబాద్ టు అమరావతి బస్సు యాత్ర ఫిబ్రవరి 1న ప్రారంభం కానున్నది. ఈ బస్సు యాత్ర హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రారంభమై తెలంగాణ, ఆంధ్రాలోని కొన్ని జిల్లాలను కవర్ చేస్తూ, పుస్తక పఠనం గ్రంథాలయాల ఆవశ్యకతను తెలియజేస్తూ ఆంధ్రలోని నాగార్జున యూనివర్సిటీలో 3న ముగియనున్నది. ఇందులో భాగంగా మంగళవారం కుటుంబ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా అద్దంకిలోని నందమూరి కళాపరిషత్ పీపుల్ లైబ్రరీ కార్యాలయం దగ్గర గ్రంథాలయ బస్సు యాత్ర కరపత్రం గ్రంథాలయ ఉద్యమం శ్రేయోభిలాషుల ద్వారా ఆవిష్కరించడం జరిగినది. పీపుల్ లైబ్రరీ నిర్వాహకులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ పుస్తక పఠనం కొరవడి నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థులు ఎన్నో అవకాశాలు కోల్పోతున్నారని, ఎక్కువ శాతం మానవీయ విలువలకు దూరమై మనుషులు మృగాలుగా మారుతన్నారని అన్నారు. విద్వాన్ జ్యోతి చంద్రమోళి గాడేపల్లి దివాకర్ దత్తు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, మల్లాది శ్రీనివాసరావు, తాళ్లూరు బాబురావు,లెక్చరర్స్ జ్యోతి రమేష్ బాబు,డాక్టర్ఆనంద్,బుజ్జిబాబు, చేబ్రోలు వెంకటసుబ్బయ్య, సాంబశివరావు,కే రఘుచందు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**కథల పుస్తకాలు బహుకరణ :**
నందమూరి కళాపరిషత్ పీపుల్స్ లైబ్రరీ నుండి మన్నం త్రిమూర్తులు కాకానిపాలెం పాఠశాల హెచ్ఎం టి.సాంబశివరావుకు చందమామ కథల పుస్తకాలను స్కూల్ గ్రంథాలయ విభాగానికి అందజేశారు.

## రాజకీయ పార్టీలతోటి ఆర్డీవో సమావేశం



**చీరాల, జనవరి 27, ప్రభాతవార్త**
చీరాల ఎమ్మార్వో ఆఫీసులో అన్ని రాజకీయ పార్టీలతోటి ఆర్డీవో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఇప్పటి వరకు నమోదైన తొలగించిన, సవరించిన ఓటర్ల గురించి వివరించారు. బూతుల వారీగా కొత్తగా ఓటర్లను చేర్చాలని, బూత్ లెవల్ ఆఫీసర్లతోటి రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు సమన్వయంతో పారదర్శకంగా ఓటర్లు నమోదు ప్రక్రియ చేయాలని, రాజకీయ పార్టీలకు సూచించారు. అలాగే త్వరలో జరగబోయే సంస్థ గత ఎన్నికకు సమాయత్వం కావాలని దానికి సంబంధించి బూత్ ఆఫీసర్స్ తోటి, బూత్ లెవల్ ఏజెంట్లు తోటి ఒక సమావేశం ఏర్పాటు చేసి అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, వేటపాలెం ఎమ్మార్వో గీతారాణి, చీరాల మున్సిపల్ కమీషనర్ డానియల్ వివిధ రాజకీయ పార్టీ నాయకులు, జనసేన పార్టీ నుండి వేటపాలెం మండల అధ్యక్షులు డాక్టర్ మార్కండేయులు, తెలుగుదేశం పార్టీ నుండి కీర్తి ప్రసాద్, వైసీపీ నుండి యాతం మేరి బాబు, బీఎస్పీ నుండి భగత్ సింగ్, బీజేపీ నుండి పింజుల భరణి రావు, సీపీఎం నుండి నలతోటి బాబురావు, మున్సిపల్, ఎంపీడీవో, ఎంఆర్వో కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

